18-9-1992 శుక్రవారం 14 పేజీలు సంపుటి : 63 సంచిక :38 విడిప్రతి : రు. 2.00 లు
Regd. No. H.N.L. 18

# జమీన్‌రైతు

స్థాపకుడు : నెల్లూరు వెంకటరామానాయుడు

కలర్ ఆటో జెరాక్స్
శ్రీ రాఘవేంద్ర ఆటో జెరాక్స్.
రాధా థియేటర్ ఎదురుగా
నెల్లూరు : ఫోన్: 23469
లామినేషన్ సౌకర్యము కలదు.

## {చేయదల్చినదేదో చేసేయకఈదాగుడుమూతలెందుకు?}

# అసలు పివి ఉద్దేశ్యమేమిటి?

రాష్ట్ర రాజకీయాలపై ప్రధాని శ్రీ పివి ఉద్దేశ్యమేమిటో తెలియక కాంగ్రెసు వాదులందరూ కలత చెందుతున్నారు ఏదిచెప్పరు. ఏమీ చేయరు; అట్లని రాష్ట్రంలో వున్నవారిని మనశ్శాంతితో బ్రతకనివ్వరు. అందరినీ నరాలు చిక్కే టెన్షన్‌లో పెట్టి, ఎవరి ఊహలకు వారిని వదలిపెట్టి, చిద్విలాసంతో వినోదం చూస్తున్నారు ప్రధాని. ముఖ్యమంత్రిని దిగమని చెప్పరు, అసమ్మతీయులను నోర్మూసుకొని వుండమని గద్దించరు; వీరిద్దరూ పోట్లాడు కుంటుంటే చూస్తూ వూరకుండరు; పోట్లాట వద్దని సలహా చెప్పనూ చెప్పరు; ఎవర్నీ చావనివ్వరు, బ్రతకనివ్వరు.

ముఖ్యమంత్రిని దించే ఉద్దేశ్యం లేకుంటే అసమ్మతీయులను పిల్చి క్రమశిక్షణరాహిత్యం కూడదని చెప్పడం, అధిష్టాన వర్గం అధినేతగా ఆయన కర్తవ్యం. కాని ఆయనా పనిచేయడంలేదు. శాసన సభలో కాంగ్రెసు వాదులే ప్రతిరోజా ప్రభుత్వాన్ని ఎండగడుతున్నారు. సభలో ప్రతిపక్షం వలె ప్రవర్తిస్తున్నారు. ఒక రోజా మంత్రి మాదాలజానకిరాం సమస్య; మరొక రోజా తెలంగాణా సమస్య; ఇంకొక రోజా సారాయి సమస్య; ఈ సమస్యలన్నీ సాకులే. ఎక్కడ ఏచిన్న అవకాశం దరికినా, దాన్ని ఆసరా చేసుకొని ముఖ్యమంత్రిపైన మూకుమ్మడి దాడి చేస్తున్నారు. దానివల్ల నష్టం ఒక్క ముఖ్యమంత్రికి కాదు. మొత్తం పార్టీయే ప్రజలలో చులకనై పోతున్నది; కీచులాటల వల్ల ప్రభుత్వం బలహీన మవుతున్నది; ప్రతిపక్షాలకు అలుసై పోతున్నది. పివి పిల్చి- ఒక్కమాట చెప్తే, ఈ అలజడి అరక్షణంలో ఆగిపోతుంది. కా ఆయనాపని చేయడంలేదు. తనను కలిసే అసమ్మతి నాయకులకు చెవి అప్పచెప్పి, చెప్పిందంతా విని, ఇచ్చిన కాగితాలు తీసుకొని సాగనంపుతున్నారు. ఇంకొక ప్రక్క ముఖ్యమంత్రితో "నీకెందుకు ఆందోళన, నీజోలికి ఎవరూ రారు, నీ పాటికి నువ్వు పనిచేసుకో" అని ధైర్యం చెప్తున్నారు. పివి వంటి విజ్ఞుడు ఇట్లా ప్రవర్తించడం విస్మయం గొల్పుతుంది. పదిరోజులపాటు పరిశీలకుల ప్రహసనం నడిపి, పార్టీ పరువు తీసి, ఆ తర్వాత ఆ సంగతే మర్చిపోయారు. వారి నివేదిక చెత్తబుట్ట దాఖలైంది. వారిని పంపింది, అన్నేని రోజులు వుండమన్నది ఎందుకో పివి చెప్పనే లేదు. ఈ ప్రహసనం వల్ల సాధించింది ఏమిటో వివరించ లేదు. రాష్ట్రాధినేతలను ఇందిరాగాంధీ, రాజీవ్ గాంధీలు కూడా ఏడ్పించారుకాని, ఇంతటి మానసిక చిత్రహింస పెట్టడంలో తనకు తానే సాటి అన్పించుకున్నాడు పివి. ముఖ్యమంత్రిని కొనసాగించడమే పివి సంకల్పమైతే అరచి ఆగం చేస్తున్న మంత్రులను తొలగించి క్యాబినెట్‌ను పునర్వ్యవస్థీకరించడానికి గ్రీన్ సిగ్నల్ మంజూరు చేయాలి. కాని ఆ సూచన లేవీ కన్పించడం లేదు.

ముఖ్యమంత్రి శ్రీ ఎన్.జనార్ధనరెడ్డి మొన్న 15తేది దాదాపు ముప్పావు గంట ప్రధానితో సమావేశం జరిపారు. మానవ హక్కులపై జాతీయ సదస్సులో పాల్గొన డానికి ఢిల్లీ వెళ్ళిన ముఖ్యమంత్రికి అనుకోకుండా ఈ అవకాశం లభించింది. ఆ సమావేశంలో ముఖ్యమంత్రి, రాష్ట్ర రాజకీయ పరిస్థితులపై నిర్మొహమాటంగా తన అభిప్రాయాలను వెల్లడి చేసినట్లు తెలిసింది. ప్రధాని కూడా, నాయకత్వం మార్పుపై వస్తున్న వదంతులను పట్టించుకోవద్దని, ఆందోళన చెందవలదని చెప్పారట. అసమ్మతి విషయం తానుచూసు కుంటానని హామీ ఇచ్చారట. ఆ సమావేశం తర్వాత ముఖ్యమంత్రి చాలా ఉల్లాసంగా కన్పించారు; ఉత్సాహంగా వున్నారు. 27తేది అసెంబ్లీ ముగియగానే మంత్రి వర్గంలో మార్పు చేర్పుల ద్వారా ప్రభుత్వంపై చేజారిన పట్టును పునరుద్ధరించు కోవడానికి ఏర్పాట్లు చేసుకొంటున్నట్లు వినికిడి!.

కొరవ 6వ పేజిలో



శ్రీవారి భవన్
శాకాహార ఫలహార – భోజన శాల
శారదా స్వీట్స్ & ఐస్‌క్రీమ్స్
ఆర్.ఆర్.స్ట్రీట్ – నెల్లూరు

మీ కుటుంబ సమేతంగా
విచ్చేసేందుకు
వసందైన విందు భోజనానికి, సేద
తీరే చల్లని ఐస్‌క్రీమ్స్‌కు
– నెల్లూరు టౌన్ సెంటర్లో –
స్టోన్‌హౌస్‌పేట మురళీకృష్ణ వారి
నేతృత్వంలో వెలసిన ఏకైక
శాకాహార భోజన ఫలహార శాల.

14.9.92 తేది మా శ్రీవారి భవన్ ప్రారంభోత్సవానికి విచ్చేసిన
శ్రీ ఆనం వివేకానంద రెడ్డి గార్కి
శ్రీ ఊటూకూరు బ్రహ్మా రెడ్డి గార్కి
మరియు మిత్రులు శ్రేయోభిలాషులకు
కృతజ్ఞతా పూర్వక నమస్సుమాంజలి

భవదీయుడు
బోదనపు శ్రీనివాసులు
ప్రొప్రైటర్

## కాలక్షేపం సంగతి దేముడెరుగు....

# చీట్లాట వ్యసనంతో కుటుంబాలు నాశనం!

మెక్లిన్స్ క్లబ్ లైబ్రరీ ఒకప్పుడు [..]నలో ఉత్తమ లైబ్రరీగా ప్రసిద్ధి. [..]పయోగపడి వుండేది. [పా]ఠకులకుపయోగ పడే పుస్తకాలు [..] [..]యినా, కాలక్షేపానికి పనికివచ్చే తెలుగు [న]వలలు, గివలలు దండిగా వుండేవి. [అ]ప్పటికప్పుడు కొత్తవి కొనేవారు. క్రైమ్, [ర]్మ్యానటిక్ వంటి ఖరీదైన ఆంగ్లమ్యాగజైన్లు [..]రికి చేతు ఇంక్కటిగా వుండేవి. [అ]టువంటి లైబ్రరీకి పుస్తకాలు తెప్పించడం [మా]నేశారు. పలు పత్రికలు నిల్చిపోయాయి. [క్ల]బ్ ఆవరణలోని ఇతర వసతుల పరిస్థితి [అ]ట్లనే వుంది. ఇండోర్ స్టేడియం కట్టదాన్నైతే కట్టారు కాని, దాన్ని ఉపయోగాపెట్టే పనులేవీ లేవు. క్యారమ్స్ మాత్రం ఆడుతుంటారు. స్టేడియంకు నిర్వహణలేదు. కట్టిన్నా పాతై

**భ్రష్టుపట్టి పోతున్న మెక్లిన్స్ క్లబ్**

వినిగిపోయాయి. బిలియర్డ్స్ టేబిల్ ఓబాయకాలంనాడు అదృశ్యమైంది. టేబిల్ టెన్నిస్ మాత్రం ఊపర దాపరగా జరుగుతూంది.

ఏడాదికి 15 లక్షలకు పైన వచ్చే ఆదాయమంతా ఎక్కడ పోతున్నది అర్థమే కాదు. కొత్తచిట్ల పేకలు కొనడానికి, జీతాలివ్వడానికి పోను మిగిలిన మొత్తాన్ని బహుమతుల పేరిట సభ్యులే పంచుకొంటుంటారు. కొరవ, నరవా నిర్వాహకుల స్వయం పోషణకు ఉపయోగపడుతున్నట్లుంది. క్లబ్

కొరవ 10 పేజిలో

## పినాకినీ తీరం

వెంకటగిరి

### వెనుకబడే వుంది!

ఇప్పుడు కూడా జాతర్లు, జంతు బలుల వంటి అనాగరిక, ఆటవిక పద్ధతులను అనుసరిస్తుంటే వెనుక బడిందని గాక ముందు బడిందనాలా?

వెంకటగిరి పోలేరమ్మ జాతర వెంకటగిరీయులకు చాలా ముఖ్యమైంది; ముఖ్యమైందనడం కంటె ప్రాణ ప్రదమైంది. దేశంలో ఎక్కడ ఏ మారుమూల వున్నా ప్రతి వెంకటగిరీయుడూ ఆ జాతరకు అక్కడకు చేరుతాడు; వెంకటగిరి నివాసుల బంధుమిత్ర వర్గమంతా ఆ రెండు మూడు రోజులు అక్కడ కేంద్రీకృత మవుతుంది. మొక్కుబడులు, గిక్కుబడులు చెల్లించుకుంటారు. మొక్కుబడులంటే వెంకటేశ్వర స్వామికి వలె డబ్బు దస్కం సమర్పించడం కాదు; మా కోర్కెలు నెరవేరితే, మా కష్టాలు తీరితే పొట్టేలును నీకు చూపించి, కసాయిలా నరికి పొట్టనిండా ఆరగిస్తాం తల్లీ అని మొక్కుకుంటారు. తన పేరు చెప్పుకొని భక్తులు పండుగ చేసుకోవడం తప్ప ఆ అమ్మకు చిల్లిగవ్వ ముట్టదు. ఆమె కళ్లు చూస్తే పిల్లలు దడుసుకునేంత భయంకరంగా వుంటాయి గాని, ఎవరి మీదా కోపంతో గ్రుడ్లురమదు!

అమ్మవారికి దున్నపోతుల మొదలు, కోళ్లవరకు బలి ఇవ్వడమే కాదు, చుట్టాలు పక్కాల విందులకు అందరి ఇళ్లలో వేల జీవాలు హరీ మంటాయి. మరణ వేదనతో అవి రోదిస్తూ, శపిస్తూ వుంటే, కుమ్మరి చేసిన కొత్త బొమ్మ అయిన పోలేరమ్మ ఎంత వరకు సంతోషిస్తుందో ఏమో కాని, బలులిచ్చే వారు మాత్రం తాము పెద్దఘనకార్యం చేసినట్లు ఆనంద పడిపోతారు. రక్తపుటన్నం, పాలేకెలు, ఒక్కటేమిటి అంతా భయంకరంగానే వుంటుంది అక్కడి వాతావరణం; వెంకటగిరీయులకు మాత్రం అది పెద్ద వినోదం, వేడుక, సరదా! వెంకటగిరి రాజాగారల నుండి పోలేరమ్మను దేవాలయ శాఖ వారు తమ స్వంతం చేసుకుంటే, నిధులు లేవు కాబట్టి ఇక ముందు జాతర పూర్వపు వైభవంతో జరగదేమోనని వెంకటగిరీయుల దిగులు పడిపోయారు. కాని, ఇంతటితో ఈ అనాగరిక కార్యక్రమానికి స్వస్తి పలుకుదాం అని వారనుకోలేక పోయారు! జంతుబలి నిషేధ చట్టం అమలులో వుంది; ఈ సంవత్సరం కలెక్టరు గారు కూడా నిషేధించారు. ఇన్ని సంవత్సరాలు జంతు బలిని ఆపలేక పోయిన నిషేధాజ్ఞలు ఈ సంవత్సరం మాత్రం ఎందుకు ఆగుతాయి? ఎవరైనా మొండికేసుకొని ఆపడానికి ప్రయత్నిస్తే అమ్మవారు గుడ్లురమదూ!

బహుశా ఈ సంవత్సరం వెంకటగిరి జాతర ప్రత్యేకత –ఎప్పుడూ రాజాల ఆధ్వర్యాన జరిగేది, ఈ సంవత్సరం కాంగ్రెస్ రాజాల పర్యవేక్షణలో జరగడమేనేమో? ఇప్పుడు ఆమె దయాదాక్షిణ్యాలవసరంగా వుండేది కాంగ్రెస్ వారికే గదా! 1992లో కూడా నాగరిక నగరమనుకునే వెంకటగిరిలో జంతుబలి హర్షామోదాలతో జరుగుతున్న దంటే సిగ్గుపడవలసి వస్తున్నది. ఈ సమయంలో నాకు కీర్తిశేషులు కురుగంటి రాఘవరెడ్డి గారు స్మృతికి వస్తున్నారు. ఆయన నెల్లూరు మండపాల వీధి వాసి. ఖద్దరు ధారి; జైలుకు పోయాడో లేదో గాని కాంగ్రెస్ వాడు. ఎప్పుడూ పాత తిప్పరాజా వారి సత్రం దట్టమైన చెట్లనీడన, పిట్టగోడ మీద కూర్చొని వుండేవాడు. అతనికి జంతుబలి ప్రచారం, నిరోధం ప్రాణప్రదమైన కార్యక్రమాలు. ఎప్పుడూ వాటి గూర్చే మాట్లాడుతుండే వాడు; నిషేధావసరాన్ని గూర్చి ప్రబోధం చేస్తుండే వాడు. జిల్లాలో ఏ వూళ్లో జాతరని తెలిసినా, అక్కడకు పరుగెత్తే వాడు. ఎంత వరకు విజయుడయ్యే వాడో నాకు తెలియదు గాని, జంతు బలికి మాత్రం అడ్డుపడే వాడు. తన జీవితాన్ని జీవహింస నిషేధానికి అంకితం చేసిన మహనీయు డాయన. అటువంటి మానవతా వాది

కొరవ 8 పేజిలో


National నిప్పో స్పెషల్




నిప్పో స్పెషల్ ఎప్పుడూ సరికొత్తగా 'టాప్‌సీల్'తో నాణ్యతకి సంబంధించిన I.S.I. చిహ్నంతో వస్తుంది. టాప్‌సీల్ వున్న మొట్టమొదటి పేపర్ క్లాట్ బ్యాటరీ నిప్పో స్పెషల్. ప్రపంచ ప్రసిద్ధి చెందిన మట్సుషిట ఎలక్ట్రిక్ - జపాన్ వారి (నేషనల్ పానసోనిక్ టెక్నిక్స్ ప్రొడక్ట్స్ తయారీ దారులు) సాంకేతిక విధానంతో తయారు చేయబడి, అత్యుత్తమంగా పని చేస్తుంది. దీర్ఘ కాలం మన్నుతుంది.

National నిప్పో

ప్రపంచ ప్రసిద్ధి చెందిన
జపాన్‌లోని మట్సుషిటా ఎలక్ట్రిక్ వారి
సాంకేతిక విధానంతో తయారుచేయబడింది

## COROMANDAL AQUA CULTURE LIMITED

Project Office:
24II/116, Santhi Nagar,
Dargamitta
NELLORE - 524 003.

Head Office:
6-3-713, 7th Block,
1st Floor, Amrutha Hills,
Topaz Buildings, Panjagutta,
HYDERABAD - 500 482.

## స్వల్పకాలిక టెండరు నోటీసు

Tender Notice no.1/CAC/NLR/1992-93 Date 16.9.1992

1. ఈ క్రింది తెలిపిన పనులకు లంప్సమ్ కాంట్రాక్టు పద్ధతిపై సివిల్ అనుభవము కలిగిన వ్యక్తులనుండి సీలు వేయబడిన టెండర్లను Chairman, Coromandal Aqua Culture Limited, నెల్లూరు వారు ఆహ్వానిస్తున్నారు. టెండర్లు సీలు వేయబడిన కవర్లలో ప్రతి పని ఎదురుగా కాలం నెంబరులో తెల్పిన తేదీల యందు మధ్యాహ్నము గం.3.00లకు గాని, లేక ఆలోగా పంపవలసి యుంటుంది. అవి అదే రోజు మధ్యాహ్నము గం. 3.45 ని.లకు తెరువబడతాయి.

2. టెండరు డాక్యుమెంట్లు సరఫరా కొరకు ఉద్దేశింపబడిన దరఖాస్తుల కాలం నెం7లో తెలుపబడిన తేదిన గాని, లేక ఆలోగా గాని చేరునట్లు సమర్పించాల్సి ఉంటుంది. దరఖాస్తునకు టెండరు డాక్యుమెంటు ఖరీదు కొరకు తీయబడిన డిమాండు డ్రాఫ్టును జతపరచడం తప్పనిసరి.

3. టెండరు డాక్యుమెంటు ఖరీదును, ఛైర్మన్, కోరమండల్ ఆక్వాకల్చర్ లిమిటెడ్, నెల్లూరు వారి పేరు మీద చెల్లుబాటు అగునట్లు తీయబడిన డిమాండు డ్రాఫ్టు ద్వారా చెల్లించవలసి యుండును. ఎటువంటి పరిస్థితులలోను టెండరు డాక్యుమెంట్ల ఖరీదు వాపసు ఇవ్వబడదు. టెండరు డాక్యుమెంట్లను ఆఫీసు పనిచేయు కాలమందు కాలం నెం.8 యందు తెలిపిన తేదీలలో పొంద వచ్చును.

4. ఏదైనా అనూహ్య కారణము వలన టెండర్లు స్వీకరించు తేదీల యందు కార్యాలయము మూర్చి వేయబడినచో అవి తరువాత కార్యాలయము పనిచేయు రోజున మధ్యాహ్నము 3.00గం. వరకు స్వీకరింపబడును. ఏ కారణము తెలపకయే ఏ టెండరు నైనా లేదా అన్ని టెండర్లను తిరస్కరించుటకు Chairman, Coromandal Aqua Culture Ltd. వారు అధికారమును కలిగి యున్నారు.

5. టెండరు సమయము నందు టెండరు వేయు వారు 1/2% ఇ.ఎం.డి.గా D.D.ద్వారా టెండరుతో పాటు , Chairman, Coromandal Aqua Culture Ltd. నెల్లూరులో చెల్లుబాటు అగునట్లు చెల్లించవలెను. తిరస్కరించబడిన టెండర్ల ఇ.ఎం.డి. వాపసు ఇవ్వబడును.

6. ఇతర వివరాలు ఏవైనా కావలసినచో, Coromandal Aqua Culture Ltd. కార్యాలయము నందు , నెల్లూరులో Phone.N0. 26059నుండి తెలుసుకొనవచ్చును.

7. పని ప్రదేశము : SHRIM FARM, Coromandal Aqua Culture Ltd.కొత్త కోడూరు, T.P.గూడూరు మండలం, నెల్లూరు జిల్లా.

| S.No. | Name of the Work<br>పని పేరు | అంచనా విలువ రూ. లక్షలలో | అర్నెస్టు మని టెండరు సమయములో 12% | పని పూర్తి చేయు కాలము | టెండరు షెడ్యూలు ధర | దరఖాస్తులు స్వీకరించు చివరి తేది | టెండరు స్వీకరించు తేది |
|---|---|---|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 |
| 1. | Construction of approach roads from Bus stop to Bucking ham Canal | 1.55 | 775/- | 30 days | 100/- | 22.9.92 | 24.9.92 |
| 2. | Construction of under vented road dam with RCC pipes to Drain Canal of chennapalli palem, Kodur and Kotha Kodur Villages. | 0.45 | 225/- | 30 days | 100/- | | |
| 3. | Construction of Generator room | 0.75 | 375/- | 45 days | 100/- | | |
| 4. | Construction of Masonay main supply channel | | | | | | |
| | (a) chainage 0 to 100 m | 2.10 | 1050/- | " | 100/- | | |
| | (b) chainage 101 to 200 m | 2.10 | 1050/- | " | " | | |
| | (c) chainage 201 to 300 m | 2.10 | 1050/- | " | " | | |
| | (d) 301 to 400 m | 2.10 | 1050/- | " | " | | |
| 5. | Construction masonry Branch supply channel | | | | | | |
| | (a) chainage 0 to 100 m | 1,80 | 900/- | " | 100/- | | |
| | (b) chainage 101 to 200 m | 1.80 | 900/- | " | " | | |
| | (c) chainage 201 to 300 m | 1.80 | 900/- | " | " | | |
| | (d) chainage 301 to 400 m | 1.80 | 900/- | " | " | | |

# నెల్లూరు నలుచెర్గుల్లో విహార్మఖుడు

### ముఖ్యమంత్రి

ముఖ్యమంత్రి శ్రీ ఎన్. జనార్ధనరెడ్డి 17తేది ఉదయం నెల్లూరు వచ్చి, సాయంత్రం తిరిగి వెళ్లారు. చెప్పుకోదగిన కార్యక్రమాలు, సభలు లేవు. ఉదయం 10.15 కి తిరుపతి నుంచి కారులో నెల్లూరు వచ్చారు. రాగానే సోమశిల గెస్టు హౌస్‌లో అభివృద్ధి కార్యక్రమాల సమీక్ష. పాఠాలు అప్పచెప్పినట్లు, అధికార్లు లెక్కపక్కలు వివరించారు. తర్వాత మహిళా శిశు సంక్షేమ శాఖ నిర్మించిన వర్కింగ్ ఉమన్స్ హాస్టల్ భవనం ప్రారంభోత్సవం. పదిహేడున్నర లక్షల ఖర్చుతో కట్టిన ఈ హాస్టల్‌లో 30 మందికి నివాస వసతి వుంటుంది. తర్వాత ఎసి స్టేడియంలో 50లక్షల ఇండోర్ స్టేడియం నిర్మాణానికి శంకుస్థాపన. కోచ్‌లు పనే చేయడం లేదటనే అని ప్రశ్నించారు ముఖ్యమంత్రి గారు; ఇచ్చిన డబ్బు ఏమి చేస్తున్నారని అడిగారు. కోచ్‌ల నుంచి సమాధానం లేదు. ఆ తర్వాత అమెరికన్ ఆస్పత్రిలో కంటి చికిత్స, అల్ట్రా సౌండ్, యురాలజీ విభాగాలను ప్రారంభించారు. డాక్టర్ దేవరాజు పూల నిర్వహణలోని కార్యక్రమమిది. అమెరికన్ ఆస్పత్రికి మూరేళ్లు నిండాయి. ఆ చరిత్రాత్మక ఘట్టాన్ని ఎందువల్లనో ఆస్పత్రి నిర్వాహకులు సీరియస్‌గా తీసుకుంటున్నట్లు లేదు. ఇక్కడ ఒక ఎయిడ్స్ విభాగం నెలకొల్పేందుకు సహకరిస్తానని ముఖ్యమంత్రి హామి ఇచ్చారు.

మధ్యాహ్నం . నుంచి కార్యక్రమాలేవీ లేవు. గెస్టుహౌస్‌లో అనుచరులు, అభిమానులతో పిచ్చాపాటీ మాట్లాడి, 4 గంటల ప్రాంతంలో తిరుపతి వెళ్లిపోయారు.

ఎమ్మెల్యే జె.కె.రెడ్డి, ఎమ్మెల్సీ కుమారి పద్మశ్రీ టౌన్‌లోని కార్యక్రమాలన్నింటిలోనూ పాల్గొన్నారు. ఎందువల్లనో మంత్రి శ్రీ మాదాల జానకిరాం ఈ పర్యటనలోనూ గైర్ హాజరైనారు.

### 15 తేది జీతాలిచ్చిన మునిసిపాలిటీ

నెల్లూరు మునిసిపాలిటీలో సెప్టెంబరు నెల జీతాలు 15 తేది ఇచ్చారు. అప్పటి వరకు డబ్బులేదట. ఆఫీసులో ఎవరికీ ఏ పనీ లేదు. గోళ్లు గిల్లుకుంటూ కూర్చుంటున్నారు. కమీషనర్ గారిది మాటల పస తప్ప, చేతుల్లో ప్రయోజనం శూన్యం!

జెకెరెడ్డి గారూ - మీరైనా మునిసిపాలిటీకి ఈ దివాలా స్థితి తప్పించే మార్గం చూడండి!

### సారాయి పికెటింగ్

సారాయి వేలం పాటలు జరగనే లేదు. తిరిగి ఈ రోజు (18తేది) సాయంత్రం పాటలు పెడుతున్నట్లు ప్రకటించారు. కాని జరుగుతాయన్న నమ్మకం లేదు. ఈ ఉద్యమ నాయకత్వం ద్వారా సిపిఎం ఒక్కటే లాభపడడం చూసి కన్నుకుట్టిందేమో, తెలుగుదేశం, బిజెపి వంటి ప్రతిపక్షాలన్నీ తమ గొంతు కలుపుతున్నాయి. సాయంత్రం ఎసి స్టేడియం దగ్గర అందరూ కలిసి పికెటింగ్ చేయబోతున్నారు.

కొరవ 6 ఎ పేజిలో

మీ సేవలో
ఒక్క సంవత్సరం
నిండిన
SRIDHAR
skin & COSMETOLOGY clinic
రానున్న కాలంలో
మీ ఆదరాభిమానాలతో
చర్మవ్యాధుల నివారణలో
విస్తృత సేవలు చేపట్టాలనే
ఆకాంక్షతో
— మీ —
డా॥ సి. శ్రీధర్ రెడ్డి
M.B.,B.S.,D.D.
సాయిబాబా మందిరం ఎదుట
శంకర అగ్రహారం, నెల్లూరు-524001
పులిపిరుల నిర్మూలన, స్త్రీలకు ముఖముపై వచ్చు
వెంట్రుకల శాశ్వత నిర్మూలన, మొటిమల తీసివేయు
చికిత్సలవంటి ప్రత్యేక వైద్య సదుపాయములు

## నెల్లూరు ముచ్చట్లు

6 పేజీ తరువాత

సారాయి వేలం వాయిదా వేయడానికి, మూతపడిన అంగళ్లకు రమిషన్ ఇవ్వడానికి ముఖ్యమంత్రి నిరాకరించారు. దానితో కాంట్రాక్టర్లు పాటల్లో పాల్గొనడానికి ఇంకా ముందుకు రావడం లేదు. ఈ ప్రతిష్టంభన ఎప్పుడు సడలుతుందో ఊహకందడం లేదు.

### జనార్దనరెడ్డి బదలీ

తిరుపతి అడిషనల్ ఎస్‌పి శ్రీ డి. జనార్దనరెడ్డిని నెల్లూరు విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అడిషనల్ ఎస్‌పిగా నియమించారు. లంచాల కంపుతో కుళ్లిపోయి వున్న ఆ విభాగంలో జనార్దనరెడ్డి వంటి అధికారికి ఊపిరెట్లా ఆడుతుందో, పాపం!

### రియల్ ఎస్టేట్లు

### తిట్లు, శాపనార్థాలు!

నెల్లూరులోని రియల్ ఎస్టేట్ల నిజ స్వరూపాన్ని వెల్లడిస్తూ గత వారం వ్రాసిన వార్త పట్ల రియల్ ఎస్టేట్ కంపెనీల యజమానులు తిట్లు, శాపనార్థాలు పెడుతున్నారు. పొలం కొనకుండా, స్థలం చూపకుండా, ఏ అనుమతీ లేకుండా, ప్రజలను దగా వేయడం తప్పు కాదు కాని, అది వ్రాసినందుకు నిష్ఠూరాలు కోపతాపాలు; ఏమి చేద్దాం— లోకం తీరు అట్లా వుంది!

### పెంచడానికి పరిమితి లేదా?

మళ్లీ పెట్రోలు, డీజల్, వంట గ్యాస్ ధరలను పెంచేశారు ఆర్థిక మంత్రి మన్మోహన్ సింగ్ - 15వ తేది అర్ధరాత్రి అందరూ గాఢ నిద్రలో వుంటే అదను చూసుకొని.

పాత, కొత్త ధరల వివరం దిగువ ఇస్తున్నాము.

| | పాత ధర | కొత్త ధర |
|---|---|---|
| పెట్రోలు (లీటరు) | 17.50 | 18.75 |
| డీజల్ (లీటరు) | 5.55 | 6.72 |
| గ్యాస్ (సిలిండర్) | 77.30 | 93.51 |

పెట్రోలు, డీజల్ ధరల పెంపక భారం సామాన్య ప్రజల మీద వుండదని సంజాయిషీ యిస్తారు కాని, దాని దుష్ఫలితం ఎక్కువగా అనుభవించ బోయేది, బరువును మోయబోయేది, పరోక్షంగా వారే! కార్లలో తిరిగే వారు ఒక్క నిమిషం అబ్బ అనుకొంటారు; తర్వాత అలవాటు పడిపోతారు. పెట్రోలు ధర పెరిగినప్పుడంతా కార్ల ధర పెరుగుతున్నదంటె అట్నే అనుకోవాలి గదా! డీజల్ రేటు పెంపకం మాత్రం సమాజంలోని అన్ని వర్గాల వారిని, అన్ని విధాలుగా అల్లాడించబోతుంది. వంట గ్యాస్ కొరత తీవ్రంగా వుంది; దానికి తోడు ఒక్కసారి రూ.16.21లు ధర పెరుగుదల! ఇల్లాళ్లు ప్రభుత్వం మీదకు చీపుళ్లెత్తుకో బోతారు!

మొత్తానికి ఆర్థిక మంత్రి మన్మోహన్ సింగ్ ప్రజలను బ్రతకనిచ్చేటట్లు లేదు; చావనిచ్చేట్టు లేదు!

### భీమవరం గొడవ

వెంకటగిరి నియోజక వర్గంలోని భీమవరంలో రైతులు హరిజనుల మధ్య వున్న ద్వేషాలు ఘర్షణలుగా తీవ్రరూపం దాల్చేట్లున్నాయి. ముఖ్యమంత్రి నియోజక వర్గంలోని గ్రామం ఇది. అక్కడ ఏమి జరిగినా ఆయనకు అప్రతిష్ఠ. రైతులు, హరిజనులు ఇరువురూ ఆయన అనుకూలురేనట. ఘర్షణలకు ప్రేరణ దుడుకుతనం. ఇరువైపుల వారిలోనూ వున్నదంటారు. సర్దుబాటు చేసుకోమని గ్రామంలోని ఇరువర్గాల వారిని, కఠిన చర్యలు తీసుకో వలసిందిగా కలెక్టరు, ఎస్.పి. గారలను 17తేది ముఖ్యమంత్రి నెల్లూరులో ఆదేశించినట్లు తెలుస్తున్నది.

దయచేసి ఈ జాఢ్యాన్ని మన జిల్లా దరిదాపులకు రానివ్వకండి!

### కొత్త క్లినిక్

డాక్టర్ డి.వి. కోటేశ్వర రావు, ఎం.డి., డాక్టర్ శ్రీమతి టి. లక్ష్మి, ఎం.బి.బి.యస్.,డి.జి.ఓ., 14 తేది. వి.ఆర్. కాలేజి సెంటరులో డాక్టర్ రఘురామరెడ్డి గారి 'జ్యోతి నర్సింగ్ హోం'లో తమ సొంత క్లినిక్‌ను ప్రారంభించారు. ఆయన ఫిజీషియన్, ఆమెది ప్రసూతి విభాగం. ఇరువురూ మూడు నాలుగేండ్లుగా ఇరాన్‌లో వుండి, ఇటీవలే నెల్లూరు తిరిగి వచ్చారు.

డాక్టర్ కోటేశ్వర రావు సొమ్ముయ్య, పెద్దమనిషి అయిన శ్రీ టి. ధర్మయ్య నాయుడు కుమారుడు. డాక్టర్ లక్ష్మి డాక్టర్ లలితా హెబ్బార్ చెల్లెలు. ఈ డాక్టర్ల జంట ధనార్జనతో బాటు, పేదసాద పట్ల దయార్ద్ర హృదయంతో సేవ చేయాలని మా ఆకాంక్ష.

### వివాహిత ఆత్మాహుతి

రంగనాయకుల పేటలో భార్యా, భర్తల మధ్య ఏర్పడిన స్వల్ప వివాదం భార్య ఆత్మాహుతికి దారి తీసింది. మూలాపేటకు చెందిన టి. గోవింద రెడ్డి

తరువ 6 బి పేజిలో

### సారాయి

5 పేజీ తరువ

కూలీల మధ్య చిచ్చురేపకుండా వుంటారా అన్న భయసందేహాలు వ్యక్తమవుతున్నాయి. గ్రామాలను అశాంతిమయం చేసి, కుట్రలు కుతంత్రాలతో కలతలు రేపి, పేదలను కోర్టుల చుట్టూ త్రిప్పి, పార్టీ బలం పెంచుకోవడం వీరి సహజ నైజం కాబట్టి, ఈ భయం!

రాజకీయం సంగతటుంచితే, ఈ ఉద్యమం వల్ల కాపుదు సారా సామ్రాట్టులకు లంచాల పంట పండబోతున్నది. అక్టోబరు 1తేది నుంచి కొత్తసారా సంవత్సరం మొదలు కావాలి. కాని, అప్పటికి పాటలు జరిగే సూచనలు లేవు. జిల్లాలో ఉద్యమం ప్రభావం సోకని గ్రామాలు 600 వరకు వున్నాయి. వాటి వరకు కాపుదు సారా సరఫరా చేసినా కోట్లు దోచుకోవచ్చు. ఎక్సైజ్ అధికారులు స్వయంగా షాపులు నడిపినా- వారిని బజారులో వంకాయలు, బెండకాయల మాదిరి కొనేయగల్గిన సత్తా వీరికి వుంది. అమ్ముడు పోవడం వారికి అలవాటే కదా!

ఇంకొక విచిత్రమేమిటంటే, ఉద్యమం తీవ్రరూపం ధరించినా, 450 అంగళ్ళ వరకు మూతపడినా, ప్రభుత్వ డిపోల నుంచి కాంట్రాక్టర్లు తీసుకొనే సారాయి కోటా మాత్రం తగ్గలేదట. ఏమిటి దీనర్థం? మూత పడిన అంగళ్ల సారా అంతా ఎక్కడికి పోతున్నది? మద్రాసుకు తరలిస్తున్నారా? లేక అంగడి మూతపడిన గ్రామం ఇరుగు పొరుగు పల్లెల్లో అమ్ముడుబోతున్నదా? రెండవది నిజమైతే మాత్రం ఉద్యమం దండగే. ఉద్యమ కారులు ఈ విషయం పరిశీలించాలి.

### పి.వి.

2 పేజీ తరువ

అసెంబ్లీలో అసమ్మతీయుల వైఖరి మాత్రం తిరుగుబాటును తలపింప జేస్తున్నది. బహిరంగంగా ఘాటుగా విమర్శలు చేయడానికి వెనుకాడడం లేదు.

మంత్రి మాదాల జానకిరాం ఉదంతం ముఖ్యమంత్రికి పెద్ద సమస్యగా మారింది. అసెంబ్లీ జరిగే సమయంలో ఈ సంఘటన వెలికి రావడం జానకిరాం దురదృష్టం. దీనిపై ఈరోజు (18తేది)శాసన సభలో ముఖ్యమంత్రి ఒక ప్రకటన చేయవలసి వుంది. విజయ ద్యాంకు అప్పు కుంభకోణంలో జానకిరాంపై సిబిఐ కొత్తగా జరిపే దర్యాప్తు ఏదీ లేదు. మూడు నాలుగేళ్ల క్రితమే దీనిపై పలు విచారణలు జరిగాయి. కోర్టులో కేసు కూడా పెట్టారు. ఇప్పుడు సిబిఐ దర్యాప్తుకు అనుమతిస్తున్నట్లు ప్రకటిస్తే ప్రభుత్వం ఇంతకాలం దానిని తొక్కి పెట్టినట్లవుతుంది; జానకి రామే కాకుండా ముఖ్యమంత్రి సైతం సంజాయిషీ ఇచ్చుకోవలసి వుంటుంది. సిబిఐ దర్యాప్తును నిరాకరించడం అసాధ్యమైన విషయం. ఈ సమస్య చివరకు జానకిరాం పదవిని బలి కోరుతుందో లేక తరుణోపాయం ఏదైనా వుందో ఒకటి రెండు రోజుల లోనే తేలి పోతుంది. !




21-9-92 నుండి ప్రారంభం

సిద్ధార్థ

చిన్నపిల్లల ఆసుపత్రి

సాయిబాబా మందిరం ప్రక్కన, నెల్లూరు.

• నెలలు తక్కువ, బరువు తక్కువ పిల్లలకు "ఇంకుబేటరు" సౌకర్యము కలదు.

• పుట్టిన పిల్లల కామెర్ల వ్యాధికి "ఫోటోథెరపి" కలదు.

• "వెల్ బేబి క్లినిక్" మరియు "చైల్డ్ గైడెన్స్" క్లినిక్ కలదు.

అర్జంటు కేసులు అన్నివేళల చూడబడును.

Dr. Z. శివప్రసాద్ MBBS, DCH.

Jaya - ARCHANA

# శ్రద్ధాంజలి



మా కందిరికి ఆద్యుడు – అభివృద్ధి కారకుడు, ఆరాధ్య దైవం

## బడి గురవారెడ్డి గారు

రిటైర్డ్ తెలుగు లెక్చరర్ – వి.ఆర్. కాలేజి – నెల్లూరు

7.9.92 తేది హఠాత్తుగా స్వర్గస్తులైరి. వారు లేని లోటు ఎవ్వరు తీర్చలేనిది

వారికి మా ప్రగాఢ శ్రద్ధాంజలి ఘటిస్తూ, అశ్రుతర్పణం అర్పిస్తున్నాము.

## పెద్దకర్మ 23.9.92 తేది బుధవారం

నెల్లూరు బృందావనంలోని మా స్వగృహమున జరుగును. బంధుమిత్రులు తెలియగోరుతాము.

**భార్యలు: బడి పిచ్చమ్మ, బడి రత్నమ్మ**

తమ్ముడు–మరదలు: బడి రమణారెడ్డి–సుబ్బమ్మ

కుమార్తెలు – అల్లుళ్లు: ఎమ్. మనోరమ M.D. (U.S.A) - ఎమ్. చంద్రశేఖర్‌రెడ్డి M.S (USA)

ఆర్. సరస్వతి MA (USA) - శ్రీనివాసులురెడ్డి MD (USA)


కె. శైలజ B.Sc., B.L., - విజయశేఖర్‌రెడ్డి (KVR Bros)

కుమారులు: బడి శివకుమార్‌రెడ్డి B.Sc., బడి హరిహరనాధరెడ్డి BE (USA)

కోడలు: బడి సౌమిని

మనుమలు: ఎమ్. శ్రీధర్‌రెడ్డి, కె. అమితేష్‌రెడ్డి, ఆర్. శ్రీకాంత్‌రెడ్డి

మనుమరాండ్రు: ఆర్. శిల్ప, ఆర్. సింధూర, బి. శిరీష



DTP

ఇల్లు కట్టుకోవడానికి ఋణ సౌకర్యం • మంచినీటి సౌకర్యం
అదీ ఓవర్ హెడ్ ట్యాంక్ ద్వారా • డ్రైనేజ్ సౌకర్యంతో 33, 40 అడుగుల
వెడల్పుగల W.B.M. రోడ్లు • కళ కళ లాడే వీధి దీపాలు, కాలుష్యాన్ని
దూరం చేసే చెట్లు • హాస్పిటల్, ప్రార్థనామందిరాలు, స్కూలు, పార్కుల
కొరకు కేటాయించిన స్థలాన్ని ప్రభుత్వానికి రిజిష్టర్ చేయడం

ఇన్ని సౌకర్యాలూ
మేము ఇచ్చేది
ముత్తుకూరు రోడ్లోనే
బస్సు సౌకర్యం
పక్కన్నే ఉండేది
ఇక బహుమతులా
ఏ ఢోకా లేదు

నిర్మల
రియల్ ఎస్టేట్స్

నిర్మల కాఫీ వర్క్స్ మిద్దెమీద, ట్రంకురోడ్డు, నెల్లూరు. ఫోన్లు : 22188, 29677

ఇంకా మీలో అసంతృప్తి ఉంటే పై అడ్రసు లో సంప్రదించండి!

ARCHANA

Edited, Printed and Published by N. Dolendra Prasad at Zamin Ryot Press, Nellore OFFSET Printing at Nayagara Books (Pvt) Ltd.